
KERSY

ఏడ్డించనా?

కుమారిని.

"వద్దు" తల్లికి సమాధానం చెప్పింది కుమారి.

"ఏం?"

మౌనంగా వుండిపోయింది.

"నిన్నే" రెట్టించింది -కుమారి తల్లి.

"ఆకలిలేదు."


వేయడంలా ఆకల?

"వద్దన్నానా" చిరాకుగా అన్న.

"ఎందుకలా మాడతావు? నిన్న రాత్రి తినలా, ఇవాళ పొద్దున తినలా. నిన్నెవరేమన్నారనీ?"

"నన్ను విసిగించకమ్మా. నా కొద్దంతే"

"కారణం ఏమిటి? నిన్నెవరన్నా



# చిదంబర రహస్యం

మల్లాది వెంకట కృష్ణమూర్తి

ఏమన్నా అన్నారా? తిట్టారా, తిమ్మారా? అసలేం జరిగింది?"

"ఏం లేదు"

కుమారి కంఠంలో బాధ, దిగులు గుర్తించింది కుమారితల్లి. ఏదో జరిగిందని వూహించిందామె. లేక

... ఉలా బల్లముందు వంట
., ఏదో ఆలోచిస్తున్నదానిలా కూర్చోడు.

"ఏం జరిగింది? నాకు చెప్పు" ఆప్యాయంగా అడిగింది.

కుమారి తలని టేబిల్ మీదకి వంచింది వెంటనే, చేతుల్లో ముఖం దాచుకుని. వెక్కిళ్ళు విన్పడ్డాయి.

ఏడుస్తోంది!

"ఏమ్మా? ఏం జరిగింది? చెప్పు.

"నన్ను భయంతో చంపక ఏం జరిగిందో త్వరగా చెప్పవే" అన్నది ఆవిడ వణుకుతున్న కంఠంతో, గుండెలో అలుముకుంటూన్న అనుమానాలతో.

"ఏం లేదు."

చటుక్కున అడిగిందావిడ.

"కిందటినెల బయటున్నావా?"

కుమారి ఏడుపు ఎక్కువైంది వెంటనే.

---

"ఆఖరిసారిగా చెప్తున్నాను. వచ్చే శుక్రవారం కాలేజీకి బయల్దేరిన నువ్వు నా గదికి వస్తావు. రాకపోతే నీవు రాసిన వుత్తరాలు పెళ్ళయ్యాక నీ భర్తకి పువ్వుల్లో పెట్టి అర్పిస్తా. నేను మీకెవరికీ తెలియని చోటికి వెళ్ళిపోతాను. ఐ మీన్ వాట్ ఐ రైట్ మైండ్ యు."

---

నాకు చెప్పు" ఆశ్చర్యంగా, భయంగా అడిగింది కుమారిని.

సమాధానంగా ఏడుపు ఎక్కువైంది.

ఏదో బలమైన కారణంలేకపోతే తన కూతురు అలా ఏడవదని తెలుసు ఆవిడకి. ధైర్యాన్నిస్తున్నట్లుగా కూతురు జుట్టుని చేత్తో నిమురుతూ అడిగింది ఆవిడ లాలనగా.

"నిన్నెవరైనా, ఏమైనా అన్నారా కాలేజీలో?"

వెంటనే మనసులోనే లెక్కవేసి అడిగిందావిడ తనలో ఏర్పడ్డ అనుమానం దృఢ పడుతూండగా-

"ఈ నెలా?"

వెక్కిళ్ళు.

"చెప్పి చావు .... కొంప ముంచావా?"

వెక్కిళ్ళు, వెక్కిళ్ళు, వెక్కిళ్ళు. మధ్యలో మాత్రం, 'అమ్మా' అంటోంది కుమారి, ఏడుపునాపుకునే ప్రయత్నం చేయకుండా.

... అవ్వొందా?'

కూతురు మొహాన్ని బల వంతంగా పైకెత్తి అడిగిందావిడ భయంగా. కోపంగా కాదు-భయంగా.

"అవును"

"అయ్యో రామచంద్రా" అన్నది ఆవిడ. అలాగే నేలమీద చతికిల బడిపోయింది.

పదినిముషాలకి కాని తేరుకో లేక పోయింది.

"ఎవరు?" అడిగింది ఆవిడ కూడా ఏడుస్తూ.

జవాబు చెప్పలేదు కుమారి.

"నిన్నే అడిగేది. చేపిన నిర్వాకం చాలుకాని, చెప్పి చావు. ఎవడు వాడు?"

"చిదంబరం"

"వాడా?!"

ఏడుపు.

"ఎంత అప్రతిష్ట? ఎంత అప్రతిష్ట??"

కుమారి దుఃఖాన్ని బలవంతంగా మింగుకొంది.

"ఎన్నో నెల?" అడిగిందిఆవిడ.

"రెండు" చెప్పింది కుమారి.

"నాన్నగారికి తెలిస్తే మనిద్దరినీ ఒకేతాడుతో వురేస్తారు."

కుమారి మాట్లాడలేదు. ఏడుపు పూర్తిగా దిగమింగుకునే ప్రయత్నం

"ఎలా? ఎప్పుడు. వాడెందుకొచ్చాడు నీ జోలికి" అడిగిందావిడ.

"మూణ్ణెల్లక్రితం ఓ రోజున కాలేజినుంచి తిరిగి వస్తూంటే.... గదికి పిలిస్తే అప్పుడప్పుడు వెళ్తూండేదాన్ని. ఇంగ్లీష్ లెసన్స్ చెప్పించుకోడానికి."

"మరప్పుడే ఎందుకుచెప్పలేదు?"

కుమారి మౌనంగా వుండి పోయింది.

"మీనాన్నగారికి తెలిస్తే ఇద్దరినీ కలిపి ఉప్పు పాతర వేస్తారు. అసలే కోపధారి మనిషి"

సూర్యనారాయణగారు రాత్రి ఆలస్యంగా ఇంటికొస్తారు సాధారణంగా. పంచాయితీబోర్డ్ ప్రెసిడెంట్ కాబట్టి, తల మునకలయ్యే వ్యవహారాలు ఆయనకి. తిమ్మిని బెమ్మి చేయగల ఘటనా ఘటన సమర్థుడు.

"ఏమిటి సంగతి?" అడిగా రాయన కాగితాలు చూసుకుంటూ. తన బల్లదగ్గర తారట్లాడుతున్న భార్యని గమనించి, చిరునవ్వుతో.

"డబ్బేమైనా కావాలా?"

"ఊహు. మీకో విషయం చెప్పాలి"

"అయితే నేనో విషయం వినా

... ంగతాలు పక్కకినెట్టి.

"పరి ప్రశాంతంగా వినాలి. కోపం తెచ్చుకోకూడదు"

"అంటే నాక్కోపం వచ్చే విశేషమన్నమాట. పెద్దల్లుడు మళ్ళీ డబ్బు పంపమని వ్రాసాడా? వాడో భ్రాష్టుడు. అవసరానికి డబ్బు సర్దక పోతే, దాన్ని పుట్టింటికి పంపడం అలవాటైందిబాగా. అసలు నాదే తప్పు. వాడు అడించిన...."

"అసలువిషయం చెప్పకుండానే ఎందుకలా వుద్రేకపడతారు?" అడిగిందావిడ చిరాకుగా, భర్త కోపాన్ని గుర్తించి.

తన భార్య కొద్దిగా భయంతో వణుకుతోందన్న సంగతి ఆయనకి అవగాహన అయింది.

"ఏం జరిగింది? చెప్పు" అన్నారు ఆత్రంగా.

"మీరు కోపంతెచ్చుకోకూడదు. అరిచి గొడవ చేయకూడదు"

"చెప్పు ముందర"

"మన పవనకుమారికి...."

"ఊఁ చెప్పు"

"అనుమానంగా వుంది నాకు"

"నాన్చక చెప్పేడు సంగతేమిటో?

"నెల తప్పింది. రెండో నెల జరుగుతోంది"

... లం అర్థం ...

చూసారాయన భార్య కళ్ళలోకి. తల దిమ్మెక్కినట్లయింది ఆయనకి.

"ఏమిటి?" గొణుగుతున్నట్లుగా అన్నాడు.

"చిదంబరంగాడట"

వెంటనే సుడిగాలిలా లేచారు. బట్టల స్టాండ్‌కున్న బెల్ట్ అందుకున్నారాయన.

"కుమారేదీ?" అడిగారు కోపం అణచుకోడానికి ప్రయత్నిస్తూ.

"వద్దు....కొడతారా?" అడిగింది దీనంగా.

"కొట్టదని అడగలేదునువు. కోపం తెచ్చుకోవద్దని అడిగావంతే. ఎక్కడది?" గర్జించారు.

అడ్డువచ్చిన భార్యని రెండు దెబ్బలుకొట్టి, పక్కగదిలో బిక్కు బిక్కుమంటూ వాళ్ళ సంభాషణ వింటున్న కుమారి దగ్గరికి వెళ్ళాడాయన, దెబ్బతిన్న చిరుతపులిలా.

చెయ్యెత్తి దణ్ణం పెట్టిన పవన కుమారిమీద జాలికలగలేదు సూర్యనారాయణగారికి. బెల్టుతో గబ గబా ఇష్టం వచ్చినట్లు బాదసాగారు.

కుమారి తల్లివచ్చి, అడ్డుపడి, ఆయన్ని బలవంతంగా బయటకి తోసి, గది తలుపులు వేసి, లోపల గడియ పెట్టుకుంది తలుపు.

ఆరాత్రి వండినన్నం, వండినట్లు

మర్నాడు హృదయం.

సూర్యనారాయణ గారి గుండె మండిపోతోంది. చిదంబరం. ఎన్ని గుండెలు వాడికి? తన కూతురిని-తన కూతురిని వాడుకుంటాడా? తన వల్లేకదా లేండ్ మార్ట్‌గేజ్ బేంక్‌లో ఉద్యోగం వచ్చింది. ఆ మాత్రం కృతజ్ఞతయినా లేకుండా, తిన్న ఇంటి వాసాలు లెక్క పెట్టే టంత వెధవయినాడు!

ముందు వాడి కొమ్ములు కత్తి రించి, పవనకుమారి కిచ్చి పెళ్ళి చేయాలన్న ఆలోచన వచ్చింది. తర్వాత వాడి తాహతు, తన పరపతి గుర్తుకొచ్చాయి. అనేక విధాలుగా ఆలోచించారు.

చివరికి ఓ నిర్ణయానికి వచ్చా డాయన. అదెలాంటే, వాడు చేసిన పాపానికి శిక్ష అనుభవించాల్సిందే.

నాలుగు రోజులు తర్వాత చిదంబరం శవం ఊరవతల మోటబావిలో తేలుతూ కనిపిం చింది. చిదంబరమే కాలుజారి పడ్డాడో, లేక ఎవరైనా బలవం తంగా తోసారో చర్చించుకున్నారు జనం. చివరికి రెండిట్లో ఒకటై వుండవచ్చనే నిర్ణయానికి వచ్చారు.

నవ్వుకున్నారు సూర్యనారా యణ గారు.

లోని కాలేజీకి ... వెళ్ళటం లేదు ఇప్పుడు. హైద్రా బాద్ తీసుకెళ్ళి ఎబార్షన్ చేయించా లన్న తన రెండో నిర్ణయాన్ని అమలు జరిపే ప్రయత్నంలో వున్నాడు సూర్యనారాయణ గారు.

పవనకుమారి తన దగ్గర భద్రంగా దాచిన, చిదంబరం వ్రాసిన ఆ వుత్తరం తను బట్టలు పెట్టు కునే ట్రంకుపెట్టెలో అడుగున వేసే న్యూస్‌పేపర్ కాగితంమడతల్లోంచి తీసి చదివింది. అప్పటికే చాలా సార్లు చదివింది కుమారి ఆ వుత్త రాన్ని. ఆ రోజు ఆఖరి సారిగా చదివింది.

డియర్ కుమారి,

బీద, గొప్ప తారతమ్యాల వల్ల మన ప్రేమ వివాహానికి దారి తీయదు. మీనాన్న నా డొక్కచించి డోలు కడతాడు. మరో అయిదారు నెలలలోవివాహం అయి ఎటో వెళ్ళిపోతావు.నువు కాలేజీ మానేసి ఓ రోజు నా గదిలో వుండిపోవాలి. ఆఖరి సారిగా చెప్తున్నాను. వచ్చే శుక్రవారం కాలేజీకి బయల్దే రిన నువు నాగదికి వస్తావు. రాక పోతే నీవు రాసిన వుత్తరాలు పెళ్ళయ్యాక నీ భర్తకి వుచ్చాల్లో పెట్టి అందిస్తాను. నేను మీ

... యూ వాట్ ఐరైట్, ...ుండ్ యు.

జవాబు వ్రాయి. నే శెలవు పెట్టాలో అక్కర్లేదో. నీ,

చిదంబరం.

కపిగా నవ్వుకుందిపవనకుమారి.

తనని ఆ వుత్తరాల ద్వారా బెదిరించి లొంగదీసుకుందామను కున్నాడు. అలాంటి విలన్లు కుక్కలా చావాలి. అందుకే తను చిన్న అబద్ధాన్ని సృష్టించింది. తల్లి తండ్రుల దృష్టిలో తాత్కాలికంగా చెడ్డదానిగా నిలచినా.

తన తండ్రి కోపం, ఆలోచనని చాప పరుచుకుని, ఓ మూలగా కూర్చుని "అమ్మా. ఆ అల మారలో పుస్తకాలు, ఓ గ్లాసుతో నీళ్ళు ఇవ్వమ్మా." అన్న పవన కుమారిని చూసి ఆవిడకు మతి పోయినట్లయింది.

"ఆలస్యం అయితే భయపడ్డా నంతే. ఏం కాలేదులే. ఒకోసారి ఆలస్యం అవుతుంటుందిగా నాకు" అన్నది కుమారి.

కుమారి పవనకుమారి, చిదంబరం వారం క్రితం వ్రాసిన ఆ వుత్తరాన్ని చిన్న చిన్న ముక్కలుగా చించ సాగింది తృప్తిగా. *

బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!
స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి
లోధ్ర
75 సంవత్సరములకు పైగా
సుఖజీవనమునకు
లోధ్ర టానిక్‌ను
వాడిన స్త్రీలు ఎందరో!
ఉచిత వైద్య సలహాకు
ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు
ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి
పేరు: ____________
విలాసము: ____________
____________ PIN ____________

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికిందరాబాద్ —